## క్యాంపస్ సెలక్షన్‌లో రాజేష్‌కు ఉద్యోగం



రాజేష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 11 (ప్రభ న్యూస్): కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఫైనల్ ఇయర్ విద్యార్థి మననం రాజేష్ కు హైదరాబాద్ ప్రణీత్ ఇన్నోవేటివ్స్ కంపెనీలో ఉద్యోగ అవకాశం లభించింది. ఆర్కేలో కోర్ బ్రాంచెస్ లో చదివే ప్రతి విద్యార్థికి ఒక కోర్ కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పించడం తప్పనిసరి అని ప్రిన్సిపాల్ డాక్టర్ కొండ్రగుంట రామకృష్ణయ్య తెలిపారు. క్యాంపస్ డ్రైవ్ లో ఉద్యోగం తెచ్చుకున్న మననం రాజేష్ ను కళాశాల చైర్మన్ ఎం.ఎం.కొండయ్య, సెక్రటరీ డాక్టర్ మద్దలూరి మహేంద్ర నాథ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర సంతోష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.సాయిరాం అభినందించారు.

## ఆర్‌కె విద్యార్థికి సివిల్ కోర్ కంపెనీలో ఉద్యోగం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం, కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో చదువుతున్న మసనం రాజేష్, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థి హైదరాబాద్‌కి చెందిన ప్రణీత్ ఇన్నోవేటివ్స్ ఎల్ఎల్‌పి, ఎ.యూనిట్ ఆఫ్ ప్రణీత్ గ్రూప్ అనే కంపెనీలో తమ కళాశాలలో చదువుతున్న మసనం రాజేష్‌కి అవకాశం కల్పించడం ఆనందదాయకమని, ఆర్కేలో కోర్ బ్రాంచెస్‌లో చదివే ప్రతి విద్యార్థికి ఒక కోర్ కంపెనీలో ఉపాధి అవకాశం కల్పించడం తప్పనిసరి అని ప్రిన్సిపల్ డాక్టర్ కొండ్రగుంట రామకృష్ణయ్య పేర్కొన్నారు.

## ఆర్కే ఇంజనీరింగ్ కాలేజీలో 2025 ప్లేస్‌మెంట్స్ ప్రారంభం



విద్యార్థి గిరిధర్ గోపాల్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య

ఇబ్రహీంపట్నం, జూన్ 13 (ప్రభన్యూస్): కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ - 2025 ప్లేస్ మెంట్స్ గురువారం ప్రారంభమయ్యాయి. కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ క్యాంపస్ రిక్రూట్ మెంట్ డ్రైవ్ కు అర్హులని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య తెలిపారు. మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో చదువుతున్న గిరిధర్ గోపాల్ (రిజిస్టర్ నెంబర్ 22ఎంసీ 5 ఎ 0310) హైదరాబాద్ కు చెందిన జెలిగేంట్ ఎస్ఎస్‌ఎం సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్ కంపెనీలో డిజైన్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. కళాశాలలో ఫైనల్ ఇయర్ తరగతులు ప్రారంభం కాకుండానే ప్లేస్‌మెంట్ రావడం విశేషమన్నారు. కళాశాల చైర్మన్ ఎం.ఎం. కొండయ్య, సెక్రటరీ డాక్టర్ మహేంద్ర నాథ్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొండగుంట రామకృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.సాయిరాం, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ జి.నరేంద్ర సంతోష్ కుమార్, కళాశాల యాజమాన్యం గోపాల్ ను అభినందించారు.

# 'జితారా'లో ఆర్కే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగాలు



విద్యార్థులతో జితారా కంపెని ప్రతినిధులు

PLACEMENT DRIVE HELD ON 20-8-2024

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 28 (ప్రభన్యూస్): కేతనకొండ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కు చెందిన ప్రతిభావంతులైన పది మంది విద్యార్థులకు జితారా కంపెనీలో ప్లేస్ మెంట్ లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య తెలిపారు. కళాశాలలో బుధవారం ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ విశేషమైన అచీవ్ మెంట్ అకడమిక్ ఎక్సలెన్స్ మరియు ఇండస్ట్రీ సంసిద్ధత పట్ల కళాశాల నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. విద్యార్థులు సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు చేసి జితారాలోని వివిధ విభాగాల్లో స్థానాలు పొందడం ద్వారా అసాధారణ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని ప్రదర్శించారని చెప్పారు. ఈ ప్లేస్ మెంట్ ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో అందించిన శిక్షణ, సమగ్ర విద్యతోనే సాధ్యమైందన్నారు. విద్యార్థులు వారి కెరీర్ లో రాణించటానికి అవసరమైన నైపుణ్యం అనుభవాన్ని సన్నద్ధం చేస్తుందని వివరించారు. ఈ ముఖ్యమైన మైలురాయిని సాధించినందుకు గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ అన్నారు. పదిమంది విద్యార్థులకు కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.సాయిరాం, ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర సంతోష్ కుమార్, కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. జితారా కంపెనీలో వారి కొత్త పాత్రలలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.